క్రీపూ॥ 70-19 మధ్య కాలంలో రోమన సామ్రాజ్యంలో కవిగా అత్యున్నత స్థానాన్ని పొందిన వ్యక్తి పూబ్లియస్ వర్జీలియస్. ఆయన కవితలు ఎంత ప్రసిద్ధి కెక్కాయో, ఆయన ఒక ఈగకు జరిపిన అంత్యక్రియలు కూడా చరిత్రలో అంత ప్రసిద్ధి చెందాయి.

వర్జిల్‌కు రోమ్ నగరంలోని ఎస్క్వలన్ హిల్ ప్రాంతంలో ఒక పెద్ద భవంతి ఉండేది. ఆ భవంతిలోనే నగరంలోని ప్రముఖుల సమక్షంలో ఆ ఈగకు అంత్యక్రియలు జరిపారు.

తొలుత విదేశీ గాయక బృందం విషాదగీతిక ఆలాపించడంతో అంత్యక్రియల కార్యక్రమం మొదలయ్యింది. ఈ గాయక బృందానికి ఎంతో డబ్బు ఇచ్చిరప్పించాడువర్జిల్. తర్వాత వర్జిల్‌కు సన్నిహితుడు, గురుతుల్యుడు అయిన మాసినస్ చనిపోయిన ఈగ గురించి ఉపన్యసించారు. అలాగే అంత్యక్రియలకు హాజరైన ఇతర ప్రముఖులు కూడా ఆ ఈగ గురించి గంభీరంగా ప్రసంగించారు. వర్జిల్ ఆ ఈగపై రాసిన కవితల్ని అందరికీ చదివి వినిపించి ఆహూతుల హృదయాల్ని బరువెక్కించాడట ! చివరిగా ప్రత్యేకంగా తయారు చేయబడిన పెట్టెలో పెట్టి ఈగను సమాధి చేశారు.

చనిపోయిన ఈగ అంటే తనకు ఇష్టమని వర్జిల్ చెప్పేవారట. ఈ ఈగ అంత్యక్రియలఖర్చు లక్షడాలర్లు అయ్యిందట ఆ రోజుల్లోనే!

వచ్చి చిక్కనకోసి ఎండిన తర్వాత తీసుకువెళుతుంటారు. అలాగే గుర్రపు డెక్కను శుభ్రం చేసే అవకాశమేలేదు. తూటికాడ సంగతి సరేసరి.

## చేపల చెరువులు

సహజంగా ఏర్పడిన కొల్లేటి సరస్సు నుంచి మంచినీటిని తీసుకొని కట్టలు కట్టి చేపల చెరువులుగా మార్చి పెద్ద ఎత్తున వాణిజ్య సరళిలో యిక్కడ చేపల పెంపకం సాగుతోంది. ఇది గ్రామీణుల ఆర్థిక వికాసానికి ఉపయోగిస్తుంది అనిపించవచ్చు. కాని అదే పూర్తిగా జరగలేదు.

సహకార సంఘాలుగా ఏర్పడి చెరువులు నిర్మించిన గ్రామీణులు, పేద వర్గాలవారు వాటిని బడా రైతులకు, వ్యాపారులకు లీజుకు యిచ్చేసి, వారిచ్చిన డబ్బుతో కాలం వెళ్ళబుచ్చు

"చేపల చెరువుల వలన డబ్బులు పెద్దలకు, జబ్బులు మాకు వస్తున్నాయండి"- అని ఒక గ్రామస్థుడు చేసిన వ్యాఖ్య నిజమే అనిపిస్తుంది.

చేపల పెంపకానికై వాడే మందులు, ఆహారాలు అక్కడి నీటిని కలుషితం చేస్తున్నాయి. చేపల చెరువులలోని పూటి నీరు ప్రక్కనే వున్న మంచినీటి వనరులలోనికి, పంట పొలాలలోనికి ప్రవహించి అవి కలుషితం అవుతున్నాయి. అంతేకాక కొల్లేటి ప్రాంతపు నీటిలో పెరిగే కొన్ని రకాల చేపలకు పుళ్ళు వచ్చి అవి చనిపోతున్నాయి. అసలు కొన్ని తెగల చేపలు అంతరించిపోయాయని ఒక ముసలి రైతు బాధగా చెప్పాడు. ఇక్కడి ఈ నీటిని త్రాగడం వలన పిల్లల, పెద్దల ఆరోగ్యాలు

ఈ వారం కథ

# కాల దోషం

శ్రీ. విరించి

రచయిత అవదల్చుకున్నవాడు ప్రతిరోజూ కనీసం పది పేజీలయినా వ్రాయడం అలవాటు చేసుకోవాలి. అది పనికి వచ్చేది అయినా, పరమ చెత్తగా తయారయినా - ఈ నియమం చేయి. సాఫీగా తిరగడానికి ఉపకరిస్తుంది.' అని ఏదో పుస్తకంలో చదివాడు దీపక్.

తనూ యిలాంటి నియమం పెట్టుకోవాలని అనుకోవడం అయితే చాలా సార్లు జరిగిందిగాని, ఆచరణలోనికి రావటానికి అసాధ్యం అయిపోతోంది.

ఈ ఆదివారం యెలాగయినా రెండు కథలు వ్రాసిపారేయాలని తీర్మానం చేసుకున్నాడు దీపక్. మామూలు రోజుల్లో అయితే ఆఫీసు, పనుల హడావిడి. విషయం కోసం వెదుక్కోనవసరం లేదు. ఆలోచించి పెట్టుకున్న కథల నోట్స్ కాగితాలు తయారుగానే వున్నాయి. కాదు, మురిగిపోతున్నాయి. ఆలస్యం చేస్తే కాలదోషం పట్టిపోతాయేమో గూడా!

చేయవలసిన పనల్లా తీరుబాటుగా కూర్చుని 'తెల్ల' కాగితాలను 'నల్ల' చేయడమే. 'నల్ల' పరచడం అని ఎందుకు అనకూడదంటే తను ఉపయోగించేది నల్ల సిరా గనుక!

"సినిమాకు వెళ్ళి వచ్చినప్పటి నుంచి చికాకుగానే వుంది ఇందిర.

ఎందుకో అర్థం కాలేదు సుందరానికి.

తెలిసి తెలిసి తను ఎలాంటి తప్పూ చేయలేదు.

తిరిగి వచ్చేటప్పుడు యిద్దరి మధ్య ఎలాంటి చిర్రుబుర్రులు నడవలేదు.

ఆటో మనిషితో ఎక్కువ పేచీ పడవలసి రాలేదు కూడాను - అదీ ఒక అదృష్టమే!"

ఇంతలోనే పుట్టి మునిగి పోయినట్లు 'సంతోష్' వచ్చి పడ్డాడు.

యమధర్మరాజు వచ్చినా సరే, కథలు పూర్తిగాకుండా బయటకు వెళ్ళకూడదు అనుకున్నాడు దీపక్ నిజానికి. కాని సంతోష్ చెప్పిన అవసరం వింటే ఎంత రాతి గుండె అయినా కరిగిపోవలసిందే! పది నిమిషాల పని. వెళ్ళివస్తే తను 'మానవ ధర్మం' నెరవేర్చినట్లు అవుతుంది. అలా సమాధానం చెప్పుకుని బయలుదేరాడు.

పనయితే పది నిమిషాలలో సరిపోయిందిగాని, ఈ విపత్కర పరిస్థితి నుంచి 'మాటసాయం' చేసి గట్టు యెక్కించినందుకు కృతజ్ఞతలు చెబుతూవుంటే తప్పనిసరిగా వింటూ కూర్చోవలసి వచ్చింది, అరగంటసేపు.

"భోజనం చేసి యిక నిద్రకు ఉపక్రమిద్దాం" - అన్నాడు.

కాని, భార్య అందుకు అంగీకారం తెలపలేదు.

'అటొక్కటే గదా తరువాయి. ఉండండి. కాస్త వంటగదిలో పనివుంది. అరగంటన్నా అవుతేగాని వడ్డించలేను -' అంది ఇందిర.

'అలాగే కానీ, తొందరేం లేదు. ఊరికేనే అన్నాను' అన్నాడు సుందరం.

ఇందిర వంట గదిలో వుండి, పోయింది.

సుందరం ముందుగదిలో దిగులుగా కూలబడి పోయాడు.

అరగంట దాటింది.

ఇందిర లోపలకు పిలవలేదు".

తరువాతి సంభాషణలు, సన్నివేశాలు ఊహించుకుంటూ వుండగా కడుపులో వున్న ఆకలి అంతా బయటకు వచ్చి కూర్చున్నట్లు అయింది దీపక్‌కు.

'సరే, వడ్డించు. వస్తున్నాను' అన్నాడు కాళ్ళు చేతులు శుభ్రం చేసుకుంటూ.

పాపం అర్పణకు తను చేసుకున్న ప్లానిక ఏం తెలుసును?..... భోజనం చేసి యేకటాకీని కూర్చుంటే, సాయంత్రం అయిదు గంటలకల్లా రెండు కథలూ అయిపోతాయి. బద్ధకంగా నిద్రాదేవి కుంగదీయకుండా వుండాలి.... అనుకుంటున్నాడు మనసులో.

భోజనం కాగానే గదిలోకి వెళ్ళి లోపలి తలుపులు బిగించుకున్నాడు.

అర్పణతో 'నేను బయటకు వచ్చేంత వరకూ నన్ను పిలవవద్దు' అన్నాడు.

"లోపలకు వెళ్ళి చూడాలంటే భయం సుందరానికి చికాకులో యేమన్నా మాట అన్నదంటే తను బదులు చెప్పవలసి వస్తుంది.

రగడగా తయారయితే ఈ రాత్రంతా అల్లకల్లోలం అయిపోతుంది.

పోనీ, మరో పావుగంట తర్వాత .... అప్పటి పరిస్థితిని - బట్టి ఆలోచించుకోవచ్చును - అనుకున్నాడు."

చక చక రచన సాగుతోంది.

"అతను మరో మారు లోపలకు రావడం గమనించి ఇందిర 'నాకు ఏమీ చేయ బుద్ధి కావడం లేదండీ. ఈ పూట భోజనం లేకుండానే వుండిపోదాం. మీకు బాగా ఆకలి వేస్తోందా?' అని అడిగింది.

సుందరానికి యేంజవాబు చెప్పాలో తోచలేదు.

నిజానికి ఆకలిగా లేదు. నిజమే. అయినా అభోజనంగా పడుకోవలసిన అవసరం ఏముంది?

రాత్రి ఏమీ తినకపోతే, అర్ధరాత్రి మెలుకువ వచ్చి నీరసంతో మరి నిద్రరాదు. తెల్లవారేటప్పటికి వేడి చేస్తుంది.

ఏం జవాబు చెప్పాలో తెలియకుండానే,


'ఇంతసేపు యిలాగే కూర్చుండిపోయావా?' అని అడిగాడు లాలనగా.

'పోనీ నీరసంగా వుంటే పడుకోకపోయినావా ఒక్క పూట -' అన్నాడు.

'సినిమాలో ఆ అమ్మాయి పడ్డ కష్టాలు చూచిన తర్వాత నాకు జీవితం మీద విరక్తి కలుగుతోందండీ!' అని ఇందిర సుందరానికి దగ్గరగా వచ్చి అతన్ని అతుక్కుపోయి, వెక్కి వెక్కి యేడవసాగింది.

అప్పటికిగాని స్ఫురించలేదు సుందరానికి; ఇందిర మరీ 'సెన్సిటివ్' అని.

'ఊరుకో ఇందిర. అదంతా సినిమా.



ఊరికే తెరమీద చూసినప్పుడు అలా వుంటుంది. తరువాత దాని మీద దృష్టి పెట్టకూడదు.... ఆలోచించకూడదు.' - అని ఊరడించసాగాడు.

'చివరి సీన్లో చూడు; ఎన్ని వంట పదార్థాలు ముందు కూర్చున్నారో చూడు. ఆ సినిమాలో వాళ్లందరూ; హాయిగా భోజనానికి.

అవన్నీ చూచి నేను ఎంత ఆనందించానుకున్నావు.... అన్నాడు సుందరం కొంత సేపు అయినాక.

'అవునండీ నాకూ నోరు ఊరిపో

